జాయిస్ మేయర్

కలవరమునుండి విడిపింపబడుట ఎలా?

# ఎందుకు, దేవా, ఎందుకు?

# ఎందుకు, దేవా, ఎందుకు?

కలవరమునుండి విడిపింపబడుట ఎలా

# ఎందుకు, దేవా, ఎందుకు?

కలవరమునుండి విడిపింపబడుట ఎలా

జాయిస్ మేయర్

JOYCE MEYER
MINISTRIES®
Sharing Christ – Loving People

Post Bag No. 1, Jubilee Hills, Hyderabad - 500 033

Unless otherwise indicated, all Scripture quotations are taken from The Amplified Bible (AMP). The Amplified Bible, Old Testament copyright © 1965, 1987 by The Zondervan Corporation.
The Amplified New Testament, copyright © 1965, 1958, 1987 by The Lockman Foundation. Used by permission.

Scriptures marked KJV arae taken from the *King James Version* of the Bible.

Copyright © 2018 by Joyce Meyer Ministries - Asia

All rights reserved. No part of this publication may be reproduced, distributed, or transmitted in any form or by any means, or stored in a database or retrieval system, without the prior written permission of Joyce Meyer Ministries - Asia.

Joyce Meyer Ministries - Asia
Post Bag No. 1, Jubilee Hills,
Hyderabad - 500 033

Phone: +91-40-2300 6777
Website: www.jmmindia.org

Why, God, Why? - *Telugu (R1 - 2018)*
*How To Be Delivered From Confusion*

*Printed at:*

Caxton Offset Pvt. Ltd.
Hyderabad - 500 004

# విషయ సూచిక


ముందుమాట 7

1. కలవరమును కలిగించునది ఏమిటి? 9

2. "వితర్కముల" నుండి విడిపించబడుట 13

3. విశ్వాస వైఖరి 15

4. కృప దినమునకు ఒక్కమారే వచ్చును 17

5. అట్లయితే 21

6. అయితే ఏమిటి? 25

7. నీ తెలివితేటల వలన (తల) ద్వారా నడిపింపబడుట 29

8. 'వితర్కములు' మోసము చేయును 35

9. కలవరము నీ ఆనందమును దొంగిలించును 41

నూతన జీవమును అనుభవించుట 43

రక్షణ కొరకు ప్రార్థన 45

రచయితను గురించి 47

# ముందుమాట

"దొంగ దొంగతనమును హత్యను నాశనమును చేయుటకు వచ్చును గాని, యేసు సమృద్ధియైన జీవమిచ్చుటకు వచ్చెనని" బైబిలు చెప్పుచున్నది. *(యోహాను 10:10)*

నీ సంతోషాన్ని దొంగిలించి తద్వారా నీ జీవితములో ఆనందాన్ని పొందనివ్వకుండ చెయ్యాలని సాతాను ఇష్టపడుచున్నాడు. కాని నీ జీవితములో "దేవుని ఎలా దేవునిగా ఉండనివ్వాలో" అను విషయము ఈ పుస్తకము ద్వారా నేర్చుకుని నీ కొరకు చనిపోయిన యేసు ద్వారా సమృద్ధియైన సమాధానము, సంతోషము నీవు అనుభవించవలెనని నా ప్రార్థన.

# 1

## కలవరమును కలిగించునది ఏమిటి?

నీవు కలవరము చెందితివా? నీకు అర్ధముకానిది ఏమైనా నీ జీవితంలో ఇప్పుడు జరుగుచున్నదా? బహుశా అది నీ గతము కావచ్చు మరియు నీ గత జీవితము ఎందుకు అలా ఉండవలసి వచ్చినదన్న విషయము నీకర్ధము కావటము లేదు. "నేనే ఎందుకు, దేవా? అలాగో, ఇలాగో అది ఎందుకు జరిగియుండ కూడదు? అని నీవు అడుగుచూ ఉండవచ్చు. ఇలాగే ఎందుకు జరుగవలసి వచ్చినది? అది నాకు ఏమి అర్ధము కావటము లేదు!"

కలవరముతో అనేకమంది బాధపడుచున్నారు అన్న విషయాన్ని నేను గుర్తించుట ప్రారంభించాను. నా వంతు నేను గతములో అనుభవించాను. గనుక అది ప్రజలను ఎలా హింసించగలదో అది నాకు తెలుసు, మరియు ప్రజలు ఎందుకు కలవరపడెదరు, దానినుండి బయటపడుటకు ఏమి చెయ్యాలో అని ఆలోచించుట ప్రారంభించాను.

ఒక రాత్రి క్యాన్సాస్ నగరములో బహిరంగ సభను ఏర్పాటు చేసినాను. సుమారుగా 300 మంది హాజరైనారు. ఏదో ఒక విషయములో ప్రస్తుతము మీలో ఎంతమంది కలవరపడుచున్నారన్న ప్రశ్న అడగాలన్న నడిపింపు నాకు

కలిగినది. కేవలము ఇద్దరు మాత్రమే వారి చేతులు ఎత్తకపోవడం చూసి నేను ఆశ్చర్యపోయాను. వారిలో ఒకరు నా భర్త.

నేను చూచినది సరైతే, 300 మందిలో 298 మంది కలవరము చెందినవారని దీని అర్థము. అది 99.3%. నేను వేరు వేరు గుంపులను కూడా పరిశోధించుట ప్రారంభించినప్పుడు, దాదాపు ప్రతిచోట ఇదే విషయాన్ని కనుగొనినాను. ఈ శాతములో వ్యత్యాసమున్నను అది ఎల్లప్పుడు ఎక్కువే.

కలవరము కలిగించుచున్నదేమో నాకు వెల్లడిపరచు ప్రభువా అని అడిగినప్పుడు, "ప్రతిదానిని అర్థము చేసుకొని ప్రయత్నించుట ఆపమని" ఆయన చెప్పినాడు. అప్పుడు వారు కలవరము చెందడం ఆపివేస్తారు. ఇప్పుడు నేను కలవరముతో ఎందుకు బాధింప బడుటలేదో అనునది ఖచ్చితముగా గుర్తించగలిగాను. ఇంకను నాకర్థము కాని విషయములు నా జీవితమందు చాలా కలవు, కాని ఇప్పుడొక గొప్ప వ్యత్యాసము కలదు, ప్రతిదానిని అర్థము చేసుకొని ప్రయత్నించు ప్రమాదము నుండి దేవుడు నన్ను విడిపించినాడు. *నాకర్థము కాని విషయాలను తెలుసుకొనే ప్రయత్నము చేయకుండునట్లు దేవుడు నన్ను వితర్కమునుండి* (2 కొరింథీ. 10:5లో కనబడు వితర్కములు) విడిపించినాడు.

అది చాలా సులభమనిపిస్తుంది, అనిపించుటలేదా? అన్ని అర్థము చేసుకొనవలెనన్న (వితర్కమను) శోధనను ఎదిరించుట ద్వారా కలవరమనే హింసనుండి నాకు సంపూర్ణ విడుదల కలిగినది. నీవు వాటిని గూర్చి ఆలోచించుట వాస్తవముగా ఆపినట్లయితే అది "మనస్సు" అనే ప్రాంతములో జరుగును కనుక అది నీకు నిజముగా అర్థవంతముగా నుండును.

సాతానుతో యుద్ధములో ఓడినా గెల్చినా, యుద్ధము జరిగే స్థలమైన మనస్సు ఒక రణరంగము. "*దేవుడు అల్లరికి కర్తకాడు*" (1 కొరింథీ. 14:13) కాని సాతానుడు అల్లరికర్త, దేవుని వాక్యానుసారముకాని వితర్కములను... మనకు అపవాది ఇవ్వజూపును. యుద్ధములో జయించుటకు మనము విడిచిపెట్టవలసిన ఆలోచనలలో ఒకటి వితర్కమని (2 కొరింథీ. 10:4,5) లో వ్రాయబడినది.

> "మా యుద్ధోపకరణములు శరీరసంబంధమైనవి కావుగాని, దేవుని యెదుట దుర్గములను పడద్రోయజాలినంత బలము కలవైయున్నవి.
>
> (కాబట్టి) మేము వితర్కములను, దేవునిగూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు (అభిషిక్తుడైన మెస్సియాకు) లోబడుచున్నామని" ఈ వచనములు తెలియజేయుచున్నవి.

అన్నింటిని అర్ధము చేసుకొనుటకు ప్రయత్నించవద్దని వాక్యము ఉపదేశించినయెడల, దానికి మనము విధేయత చూపవలెను మరియు వితర్కములు కలిగినప్పుడు మన ఆలోచనలతో క్రీస్తుకు లోబడవలెను. మన యుద్ధము మానసికమైనదని లేఖనాలు చెప్పుచున్నవి. సాతానుడు మన మనస్సులపై దాడిచేయును ఈ లేఖనాల ప్రకారము మన తలంపులతో దాడులనెదుర్కొన ప్రయత్నించుచున్నామని అర్థము. అవాస్తవమైన విషయాలను ఆలోచించి యుక్తముకాని వాటిని ఎప్పుడైనా నీ మనస్సు అను తెరపై చూచినావా? నీ సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలో అను విషయాన్ని తెలియచేయు వేరు వేరు పథకాలు, భావనలే సిద్ధాంతాలు. మరియు దేవునికి మాత్రమే సాధ్యమైన జవాబులను కనుగొనుటకు మన మనసు చేయు ప్రయత్నములే వితర్కములు.

దేవునికి మాత్రమే సాధ్యమయ్యే జవాబు కనుగొనేందుకు మనస్సు ప్రయత్నించుటద్వారా కలవరము కలుగునని ఈ అధ్యాయమును క్రోడీకరించవచ్చు. ఏదో ఒక కారణమునుబట్టి అది ఆయనకే తెలియును, మనకది ఆయన తెలియచేయుటలేదు.

# 2

# "వితర్కముల" నుండి విడిపించబడుట

వితర్కముల నుండి నేను పొందిన విడుదలను నీవు అభినందించక మునుపు నేను ఎలాంటి మనస్సు కలిగియున్నానో నీవు మొదట అర్థము చేసికొనవలెను.

ఎవరిపైన ఆధారపడకుండ, స్వతంత్రంగా మరియు నాపై నేను ఆధారపడియుండుట ఉత్తమమైన మరియు క్షేమకరమైన విధానమని నా జీవితారంభములో నేను తలంచినాను. ఎంత తక్కువ సహాయము అడగవలసివుంటే అంత మంచిది. ఎందుకంటే నేను ఎవరికి ఏమియు రుణపడియుండను అని తలంచాను. గాయపరచబడు విషయములో అలసిన నన్ను ఇటువంటి పద్ధతి బాధనుండి రక్షించునని అనుకున్నాను.

నా పద్ధతి సరియైనది కాదని గుర్తించి దానిని ఒప్పుకొనుటకు నాకు చాలా సమయము పట్టింది. నాకు చాలా సమయము పట్టింది గనుక బాధపడుచు, వితర్కము చేయుచు అన్నింటిని అర్థము చేసుకొనుటకు ప్రయత్నించుచు, ఊహించుకొనుచు, ఆలోచించుచు, వ్యసనపడుచు, భంగపరచపడుచు మరియు ఆలాగు ఇంకెన్నో కలవు. ఇలా నా సమయాన్ని గడిపాను. ఎంత ఎక్కువ స్వతంత్రులుగా ఉంటే, అంత దేవుని గాని మరి ఎవ్వరినైన నమ్ముట మనకు కష్టతరమగును.

ఆయనకు వేరుగాక, మనపై మనము ఆధారపడక, ఆయనపై ఆధారపడాలని ప్రభువు ఇష్టపడుచున్నాడు. యేసుక్రీస్తుపై నీవు ఎక్కువగా ఆధారపడినప్పుడు ఆయన సమస్తము ఎరుగునని నీవు గుర్తించి నీకు అర్థముకాని విషయాలను ఆయనకు విడిచిపెట్టగలుగుతావు. అప్పుడు యుక్తకాలమందు ఆయన నీకు వాటిని బయలుపరచును.

నిశ్చేష్టతను ఈ రకమైన వైఖరితో ముడిపెట్టి గందరగోళము చేయవద్దు. కనీసము విశ్వాస సంబంధిత విషయములోనైనా మనము నిశ్చేష్టులుగా ఉండకూడదు. నీ జీవితములో లేక నీ స్నేహితుని జీవితములో అర్థముకానిది ఏదైనా జరిగిన యెడల, నిశ్చయముగా నీవు ప్రార్థనతో ప్రారంభించాలి. ఆయన ప్రత్యక్షత, మరియు వెలుగులో విషయాన్ని అర్థము చేసుకొనే అవగాహన ఇమ్మని పరిశుద్ధాత్మని అడిగి, దేవుని సమయములో ఆయన నీకు జ్ఞానోదయము చేయునని ఎరిగి, ఆయన వీటన్నింటిని నీకు బయలుపరచేంతవరకు వేచియుండుము.

నీ హృదయములో ప్రశ్నలు తలెత్తినప్పుడు వాటిని గూర్చి మీరు కొంత సమయము యోచించవచ్చు కాని, సమయము దగ్గర పడినప్పుడు నీలో గలిబిలి ప్రారంభమవుతుంది. అప్పుడు కేవలము ఆయనకు కృతజ్ఞతలు తెలుపుచు ఆయన యొద్ద జవాబు ఉన్నందులకు సంతృప్తిచెందుము. ఆయన నీకు అది యుక్తకాలమందు బయలుపరచునన్న విశ్వాసము కలదని ఆయనకు తెలియజేయుము.

నేను వర్ణించుచున్న "నీ సొంతదానిగా తీసుకో" అను వైఖరిని నీవు అవలంబించేంతవరకు, నీవు కలవరము మరియు వితర్కము నుండి విడుదల పొందలేవు. *ఇదే విశ్వాసవైఖరి.*

# 3

# విశ్వాస వైఖరి

విశ్వాసమును ఒక సిద్ధాంతముగా, లేక దేవుని యొద్ద పొందుకునే ఒక మార్గముగా మనము చెప్పవచ్చు. విశ్వాసము ద్వారా కృప చేత మనము రక్షింపబడుచున్నామని (ఎఫెసీ 2:8,9) వచనాలలో మనము చూచుచున్నాము. "విశ్వాసమనునది (మనము) నిరీక్షింపబడువాటియొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవి (మనము) యున్నవనుటకు ఋజువైయున్నది." అని హెబ్రీ 11:1 చెప్పుచున్నది. నానావిధములుగా విశ్వాసాన్ని వర్ణించవచ్చు లేక నిర్వచింపవచ్చుకాని, విశ్వాసాన్ని చూసే సులభమైన పద్ధతియందు నాకు నమ్మిక కలదు, విశ్వాసమును వినియోగించుచున్నామా లేదా అని పరీక్షించుట, అనగా "విశ్వాసమునకు ఒక వైఖరి కలదని" చెప్పుట.

విశ్వాస వైఖరి మనలను విశ్రాంతిలోకి నడిపించును. దేవుని యందు విశ్వాసముంచువారు ఆయన విశ్రాంతిలోనికి ప్రవేశించునని (హెబ్రీ 4:3) చెప్పుచున్నది. 4వ వచన ప్రకారము దేవుని విశ్రాంతి (విశ్రాంతికి విశ్వాసము ద్వారమని, గుర్తుంచుకొనుడి) లోనికి ఒకసారి ప్రవేశించినవారు అలసట, మానవ శ్రమల బాధ అను కార్యమును ముగించి విశ్రమించును. వితర్కము మరియు శ్రమ అనునవి నిన్ను విశ్రాంతిలోనికి కాక కలవరములోనికి నడిపించును.

నన్ను గూర్చి చింతించువానిపై నా చింత యావత్తు వేయుదును (1 పేతురు 5:7) అని విశ్వాసవైఖరి చెప్పును. *జరుగుచున్న ప్రతిదానిని అర్థము చేసికొనక్కర్లేదు మరియు తెలుసుకొననక్కర్లేదు. ఇవన్నియు తెలిసిన వ్యక్తిని ఎరుగుట నన్ను సంతృప్తిపరచును.* (రచయిత అభిప్రాయ వివరణ). ఆయన ఏమి చేయుచున్నాడు అనునది తెలుసుకొనేందుకు ప్రయత్నించే బదులు ఆయనను తెలుసుకొనుటకు నీ సమయాన్ని వెచ్చించు.

విశ్వాసవైఖరి నిన్ను బాధించదు, వ్యసనపరచదు లేక రేపటిని గూర్చిన చింత కల్గించదు ఎందుకనగా రేపటిని గూర్చి తెలియని విషయాలు కూడా యేసు ఎరిగియున్నాడని విశ్వాసవైఖరి చెప్పును. ఆయన నిన్న నేడు నిరంతరము ఉన్నవాడని గుర్తించుకొనుము. జగత్తుపునాది వేయబడకమునుపే ఆయన ఉన్నాడు. సృష్టియందు ఆయన సహాయపడినాడు. నీవు పుట్టకమునుపే నిన్ను ఆయన ఎరిగియున్నాడు. నీ తల్లిగర్భమందు ఆయన స్వహస్తాలతో నిన్ను రూపించినాడు. ఆయన ఆదియందు ఉండుటయే కాక, ఆయన ఆదియై (అల్ఫా) యున్నాడు.

అంతము గూర్చి ఏమిటి? పరిస్థితులను నడిపించుచు మధ్యలో తప్పుకొనునా? కాదు! ఆయన ప్రారంభించినది ఆయన ముగించును (హెబ్రీ 12:2; ఫిలిప్పీ 1:6) అంతముందు 'ఒమేగా' అయి ఉన్నాడు. 'అల్ఫా, ఒమేగా ఆయన ఆదియు అంతమే కాకుండా, మధ్యలో కూడా ఆయన సమస్తమైయున్నాడు'.

యేసు కొంత కాలము ఆలస్యమును చేసిన యెడల, మనకు చాలా రేపటి దినములు మిగిలియున్నవి, ఆయన నా కొరకు ఏమి కలిగియున్నను, ఆయన నన్నూ నా భవిష్యత్తును తన అరచేతిలో చెక్కియున్నాడు. గనుక (యెషయా 49:16) నేను దాని విషయములో సంతోషించి ఆదరించబడెదను.

ఈ విశ్వాస వైఖరి ఒకరోజుకు సరిపడే విధంగా ప్రతిరోజు కొరకు ఉండును.

# 4

# కృప దినమునకు ఒక్కమారే వచ్చును

"వితర్కములు" మనలను గతములోనైనా బంధించును లేక భవిష్యత్తులోకి నెట్టుటకైనను ప్రయత్నించును. "విశ్వాసమనగా" అని బైబిలు చెప్పుచున్న విషయాన్ని గుర్తుంచుకొనుడి. (హెబ్రీ 11:1). గతములో జీవించడానికి ప్రయత్నిస్తే జీవితము కష్టతరమవుతుంది. "నేను గతములో ఉన్న వాడను" అని తన్ను తాను ఆయన పిలుచుకొనలేదు. భవిష్యత్ యందు జీవించ ప్రయత్నించినా లేక రేపేమి జరుగునో అన్నదానిని అర్థము చేసుకొనేందుకు ప్రయత్నించినను జీవితము కష్టతరమవుతుంది. "ఉండబోవుచున్నవాడను" అని తన్ను తాను పిలుచుకొనలేదు. ఈ దినమున అనగా నీవున్న దినమున జీవించుటకు ప్రయత్నించినట్లయితే, జీవితము సులభముగా ఉంటుంది. "నేను ఉన్నవాడను అనువాడనని" ఆయన చెప్పినాడు. *ఇప్పుడు* "విశ్వాసముగా".

ఎందుకు భయపడుచున్నారు? ధైర్యము తెచ్చుకొనుడి. నేనే అని (మత్తయి 14:27, రచయిత అభిప్రాయ వివరణ) తుఫాను యందు చిక్కుకొనిన తన శిష్యులతో ఆయన చెప్పుచున్నాడు. నీవు అర్థము చేసుకొనుచున్నావా? మీ కొరకు "నేనిక్కడ ఉన్నాను", "నేనున్నప్పుడు" ప్రతిది కూడా సక్రమంగా ఉండునని యేసు చెప్పుచున్నాడు. ఈ దినమున జీవించు! నిన్నటి గూర్చి రేపటిని గూర్చి చింతించుట

ఈ దినమును దొంగిలించును. ఈ దినమునకు నీకు కృప ఇవ్వబడినది. రేపటి కృప రేపటి వరకు రాదు. నిన్నటి కృప అంత వినియోగించబడినది. నీవు చేయవలసినది అంత చేయుటకు సహాయపడు నిమిత్తము పరిశుద్ధాత్ముడు అనుగ్రహించు శక్తి మరియు దయనే కృప. కృపను కూడబెట్టుకునేందుకు అది మనకు ముందు అనుగ్రహింపబడదు.

అరణ్యములో ఉన్న ఇశ్రాయేలీయులు గుర్తుచేసుకున్నట్లయితే పరలోకము నుండి వారికి ఆహారము కురిపించుట ద్వారా దేవుడు వారిని దినదినము అద్భుతంగా పోషించాడు. దానిని "మన్నా" అని వారు పిలిచారు. మనవలె రేపటికి ఈ దినమునకు సరిపడినంత కూర్చుకొనవలెనని వారు ఆశించినారు. ఒకవేళ రేపటి ఉదయమున దేవుడు అద్భుతము చేయమరచునేమో అని రేపటి దినమునకు కూడా సరిపడ కూర్చుకొనవలెనని ఇష్టపడినారు, కాని విశ్రాంతి దినమునకు తప్పించి వారికి అవసరమైన దానికన్నా ఎక్కువ సమకూర్చుకొనుటను దేవుడు నిషేధించినాడు. ఒక దినమునకు అవసరమయిన దానికన్నా ఎక్కువ కూర్చుకున్నప్పుడు అదనమైనది కుళ్ళిపోయేది.

ఆగి దీన్ని గూర్చి కొంచెముసేపు ఆలోచించండి. ఈ దినాలలో ఇది మన జీవితాలకు అన్వయించుకొనుటకు వీలుపడే శక్తివంతమైన మాదిరి. వితర్కము చేసి, చింతించి మరియు వ్యసనపడుచున్నప్పుడు, నీవు రేపటికి మన్నాను సమకూర్చుకొన ప్రయత్నించుచున్నావా? రేపటికొరకు ఆయనయందు నమ్మికయుంచాలని నీ పరలోకపు తండ్రి ఇష్టపడుచున్నాడు. "నీ స్వబుద్ధిని (తలంపులను) ఆధారము చేసుకొనక నీపూర్ణ హృదయముతో యెహోవాయందు నమ్మికయుంచుము" అని (సామెతలు 3:5)లో ప్రభువు చెప్పుచున్నాడు.

నేను ఒకసారి క్రింద ఉన్న దృష్టాంతాన్ని చదివినాను. యేసుక్రీస్తు కొరకు సాక్ష్యమిచ్చినందువలన ఇద్దరు వ్యక్తులు జైలులో వేయబడినారు. మరుసటి దినము ఉదయమున వారు కొయ్యలో కాల్చి చంపబడవలెను. వారిలో ఒకరు దేవుని

మార్గములయందు మంచి అనుభవము కల్గిన వృద్ధుడు. మరొక వ్యక్తి దేవుని అధికంగా ప్రేమించినను ఆయన మార్గములయందు ఎక్కువ అనుభవము లేని యవ్వనస్తుడు.

సాయంత్రము చీకటి పడుచున్నది గనుక యవ్వనస్తుడు క్రొవ్వొత్తి వెలిగించుటకు అగ్గిపుల్లను గీసినాడు. ఈ ప్రక్రియలో తన వ్రేలిని కాల్చుకొన్నాడు. "వ్రేలిని కాల్చుకొనుటయే నన్ను ఇంత గాయపరిస్తే, కొయ్యవద్ద కాల్చబడుట నేను ఓర్చుకొనలేనని" భయముతో కేకలు వేయుట ప్రారంభించినాడు. "కుమారుడా నీ వ్రేలిని కాల్చుకొనమని దేవుడు అడుగలేదు గనుక దాని విషయములో తన కృపను నీకనుగ్రహించలేదు అని వృద్ధుడు క్రింది మాటలతో ఆదరించినాడు. నీ జీవితములో ఈ త్యాగము చేయమని ఆయన నిన్ను అడుగుచున్నాడు. మరియు నీవు చేయవలసిన దానికి రేపటి ఉదయమున ఆయన కృప అనుగ్రహించునన్న నిశ్చయత నీవు కలిగి యుండవచ్చు."

గమనించండి, అనేక సంవత్సరాలు దేవునితో నడచిన వృద్ధునకు మరుసటి ఉదయమున కృప తప్పక అనుగ్రహింపబడునని తన అనుభవము నుండి తెలుసుకున్నాడు. కాబట్టి ప్రస్తుతమందు ఆయన ఆదరించబడి ప్రస్తుతమందు ఆయన విశ్వాసము కల్గి, రేపటి సామర్థ్యము (కృప) రేపు అనుగ్రహింపబడునని నమ్మినాడు.

విశ్వాసము "వితర్కములనుండి" విడిపించునని ఈ దృష్టాంతమందు గమనించవచ్చు విశ్వాసము భవిష్యత్తును అర్థము చేసికొనవలసిన పనిలేదు. రేపటి మన్నాను రేపే దేవుడు ఇచ్చునని విశ్వాసము ఎరుగును గనుక అది విశ్రమించును. రేపటి దినము గూర్చి ఆలోచించుట (వితర్కించుట) ద్వారా గతములో జరిగిన దానినిబట్టి చింతించుట ద్వారా మీరు ఈ దినమును వ్యర్థపరచవద్దని మిమ్మును ప్రోత్సహించుచున్నాను.

నేను ఒకసారి ఇలా చదివాను: నిన్నటి దినము రద్దు చేయబడిన చెక్కులాంటిది; రేపటి దినము వాగ్దాన పత్రములాంటిది, ఈ దినము నీకు ఉన్న రొక్కపు ధనము కనుక దానిని యుక్తముగా వాడుకొనుము.

# 5

# అట్లయితే

వెనుక ఉన్నవి మరచి ముందున్న వాటి కొరకై వేగిరపడమని (ఫిలిప్పీ 3:13) అపోస్తలుడైన పౌలు ఫిలిప్పీ పత్రికలో బోధించుచున్నాడు. మన తలంపులయందు కాక గతమును మనము ఎలా పట్టుకొని ఊగులాడెదము? మానసికముగా గతాన్ని మరలా మరలా గుర్తుచేసుకొంటూ ప్రస్తుతమందు జీవిత చక్రాలను త్రిప్పుటలో మన శక్తిని ఉపయోగిస్తున్నాము.

పదే పదే గతములోని తప్పిదములయందు తిరిగి జీవించుచున్నావా? నేను ఎందుకు అది చేశాను అని ఎప్పుడైనా యోచించుచున్నావా? ఓ, నేను అలా చెప్పియుండకపోతే లేక చేసియుండకపోతే, లేక నేను ఈలాగు చేసి ఉన్నట్లయితే. "*ఉన్నట్లయితే*" అను వాటి విషయములయందు జాగ్రత్త వహించండి.

ప్రతిది నీవు చేయవలసిన రీతిలో చేయుచున్నను, పరిస్థితులు దుఃఖకరముగా మారుచున్నవని ఒకవేళ నీవు అనుకొనియుండవచ్చు. పరిస్థితులు అలా ఎందుకు మారినవి? ఎందుకు, దేవా, ఎందుకు? నాకు ఇవేమి అర్థము కావటము లేదని నీవు ఆశ్చర్యపోతూవుండవచ్చు. దీనిని నేను ఆలోచించవలెను! వీటన్నింటిని తెలుసుకొనలేకుండ ఉండలేకపోవుచున్నాను; అయ్యో నాకు చాలా కలవరముగా నున్నది.

నీ ఆలోచన ఇలా ఉన్నదా? నేను గట్టిగా చెప్పాలంటే "*నిన్ను నీవు హింసించుకొనుచున్నావు*" దీనిని చేయుచూ నేనునూ సంవత్సరములు గడిపినాను. *అది పనిచేయదు!* గతమందు నాకు అర్థముకాని విషయాలు ఇంకనూ అనేకములు కలవు. వెనుకవున్న వాటిని మరచి ముందున్న వాటికొరకు వేగిరపడుదుము అను సందేశాన్ని చివరిగా నాకు ఆయన అందించిన సందేశము కొరకు నేను వందనాలు తెలియజేయుచున్నాను. ఇప్పుడు నేను గొప్ప సమాధానాన్ని కలిగియున్నాను.

"ఎవని మనస్సు ఆయన మీద ఆనుకొనునో వారిని దేవుడు పూర్ణశాంతి గలవానిగా కాపాడునని" దేవుడు (యెషయా 26:3)లో చెప్పుచున్నాడు. ఎవని మనస్సు అయితే వితర్కములతో, ఆలోచనలతో నిండియుండునో వానిని పూర్ణశాంతిగలవానిగా కాపాడుదునని ఆయన చెప్పుటలేదు.

అన్యాయ మరియు అక్రమమైన విషయాలు జరుగుననునది స్పష్టము. నా గతములో బహుశా నా వలె, నీకు సమస్యలు, గాయాలు, బాధలు కల్గించిన విషయాలు చాలా జరిగియుండవచ్చు. కొన్నింటి నుండి కోలుకొనుటకు అనేక సంవత్సరాల సమయము పట్టింది.

ఇవన్నియు నాకు ఎందుకు సంభవించినవి అని ఆలోచిస్తూ క్రోధము, ఆగ్రహము మరియు నాపై నేను జాలిపడుచూ ఈ సంవత్సరములన్నియు గడిపినాను. దేవుడు నాకు ఎందుకు సహాయము చేయలేదు. ఇతరులెందుకు నాకు సహాయపడలేదు.

నన్ను నేను దౌర్భాగ్యురాలుగా చేసుకొనుచున్నానన్న విషయము చివరకు నేను గుర్తించినాను. నిన్నటి దినాలు అర్థము చేసుకొనుటకు ప్రయత్నిస్తూ, నాకున్న ఈ దినాలు అన్నింటిని వ్యర్థపరచుకొనుచున్నాను. "జాయిస్ నీవు జాలి పడుతువుండవచ్చు లేక శక్తివంతురాలిగాయైన ఉండవచ్చును. కనుక నీకేది కావాలో కోరుకో అని దేవుడు నాతో ఒక దినము చెప్పినాడు."

కొన్నిసార్లు నిన్నటి విజయములయందు కూడా నీవు జీవించవచ్చు. జయించుటకు నేను ఏమి చేయవలెనన్న ఆలోచన కలుగవచ్చు. నా పాత విజయములయందు నేను మానసికంగా మునిగి తేలుతూ ఉండేదాన్ని. ముందుకు వెళ్ళనివ్వకుండా అది కూడా నిన్ను ఆపి వేయవచ్చును. గతము గతమే. గతములో నీవు ఓటమి పొందినా జయము పొందినా, అది మాత్రము గతమే, అది జరిగిపోయింది. ఈ దినమున జీవించు!

తీపి గుర్తులు కలిగియుండుటలో తప్పేమి లేదు గాని గత విజయముల యందు జీవించుట పొరపాటు, గొప్ప పొరపాటు. నీ జీవితములో జరిగిన ప్రతి కార్యమునకు తెరదించి నీకొరకు దేవుడు దాచి వుంచిన మరియొక దానివైపు వెళ్ళుము "వెనుక ఉన్నవి మరచి ముందున్నవాటి కొరకై వేగిరపడుము" అని (ఫిలిప్పీ. 3:13) చెప్పుచున్నది.

"అట్లయితే" అనువాటి విషయములయందు జాగ్రత్తపడుమని మరోసారి చెప్పుటకు ఇష్టపడుచున్నాను. చెడ్డదేమైన జరిగినయెడల, "అట్లయితే" దానిని ఆ విధంగా చేసే ఉండే వాన్ని కాదు అని మనము ఆలోచించవచ్చు. అదే మంచి "జరిగినట్లయితే" దానిని మరల చేయగలను అన్న ఆలోచనలో మనము ఉండవచ్చు.

*గతాన్ని మరిచిపోండి!* దానిని అర్థము చేసుకొనుటకు ప్రయత్నించవద్దు. ముందుకు వెళ్ళేందుకు *ఇప్పుడే* తీర్మానము చేయండి.

# 6

## అయితే ఏమిటి?

భయమును కలిగించు మరొక మానసిక బాణమే (బైబిలు వీటిని అగ్ని బాణములుగా పిలుచుచున్నది. ఎఫెసీ 6:16), *అయితే ఏమిటి?* అను ప్రకటన.

డబ్బు రాకపోతే *ఏమిటి?* నీవు గాయపరచబడితే *ఏమి?* నీవు తీవ్రంగా జబ్బుపడితే *ఏమి?* నీ ఉద్యోగము కోల్పోతే *ఏమి?* నీ జీవితమంత ఒంటరిగా ఉంటే *ఏమి?* లేక ఇది ఎలా ఉన్నది, దేవునియొద్దనుండి వినకపోతే *ఏమి?* నీవు తప్పుచేస్తే *ఏమి?* నీవు విఫలమైతే *ఏమి?* వారు నిన్ను చూచి నవ్వితే *ఏమి?* నీవు తిరస్కరించబడితే *ఏమి?* ఇంకా ఎంతో జాబితావున్నది. ఆలోచన సరళిని నీవు గుర్తించుచున్నావా?

"వితర్కములు" ద్వారా అర్థము చేసుకొనయత్నించుట "అయితే ఏమిటి" మరొక రూపము సర్వసాధారణంగా అయితే ఏమిటి వెంబడి వికారమైన చిత్రాన్ని కలిగించు అనేక తలంపులు కలుగును. అయితే ఏమి? మనలను భవిష్యత్తులోనికి తీసుకువెళ్ళి జరిగిన మరియు ఎన్నటికి జరగని విషయాల భయము మనకు కలిగించును.

*అట్లయితే,* వలనే, *అయితే ఏమిటి* కూడా కలవరమును కలిగించును. మనము విడిచిపెట్టవలసిన యోచన యొక్క రెండు రూపాలే ఇవి. 2 కొరింథీ 10:10లో ఉన్న "సిద్ధాంతములు", "వితర్కములు" మరియు "యోచనల" జాబితాలోకి వచ్చు వీటిని మనము పారద్రోలవలెను.

ఆచరణాత్మక దృష్టాంతము ద్వారా నేను మీకు దీనిని ఉదహరించెదను. ఒక సమయములో వారపుకూడిక జరుపుకొనుటకు మాకు భవనము అవసరమై యున్నది. అయిదు సంవత్సరాలు పైగా మేము కూడుకున్న స్థలమును షాపింగ్ కేంద్రముగా మార్చేందుకు సుమారు రెండు సంవత్సరాలలో పడగొట్టబోవు చున్నారు. పిల్లల పరిచర్య, నర్సరీ, వారపుకూడికలు, మా కార్యాలయము మరియు ఇంకా మా పరిచర్య ఎదిగినను, సరిపడేంత స్థలము మరియు 300 కార్లు పట్టే పార్కింగ్ స్థలం మాకవసరమైనది.

అది, అంత కష్టమని ఎవరు అనుకొనరు. ఏది ఏమైనప్పటికి మీరు అనుకొనినంత సులువుకూడా కాదు. రెండు సంవత్సరాలు నుండి దాని కొరకు చూచుచున్నాము. మా అవకాశాలన్నిటినీ పోగొట్టుకొనినాము. ఇక మేము చివరకు వచ్చినట్లు మాకు అన్పించింది.

అప్పుడు ఇలాంటి అగ్ని బాణములు అపవాది మాపై విసిరినది. రెండు సంవత్సరాలు గడిచిన తరువాత కూడా మీకు స్థలము లేకపోతే *ఏమిటి?* అగ్నిబాణము కలిగియున్న వర్తమానము ఇలావచ్చినది. చవకగా వచ్చినప్పుడు ఆస్థిని నీవు తీసుకున్నట్లయితే *ఏమిటి?* ఇలాంటి సంగతిని గూర్చి నీకు ఎక్కువ తెలిసియున్నట్లయితే, బహుశా ఏమి చేయాలో నీవు ఎగిరి ఉండేదానవు. నీవు ఆస్థికొన్న తరువాత నీకు అవసరమైన ఉత్తరువులు రాకపోతే *ఏమిటి?* నీవు ఎక్కువ చెల్లించిన తర్వాత ఒకవేళ నీకు సరసమైన ధరకు లభించే మెరుగైన ఆస్థి దొరికితే *ఏమిటి?*

భవనము అవసరత రాకమునుపే వితర్కము అనే బంధకము నుండి నేను విడిపించబడినందులకు దేవునికి తరచుగా నేను వందనాలు చెల్లిస్తాను. కొన్ని సంవత్సరముల క్రితం ఇదే పరిస్థితి సంభవించినట్లయితే, నా పరిస్థితి దుఃఖపరచుకొని, గలిబిలి చెంది భయముతో వీటన్నిటి గూర్చి యోచించు సమయము గడిపే దాన్ని.

ఒకని నడత యెహోవా చేత స్థిరపచబడునని (కీర్తనలు 37:23) నేను ఇప్పుడు నమ్మగలుగుచున్నాను. మనము ప్రార్థన చేయుచూ ఆయన యందు నమ్మిక యుంచుచున్నాము గనుక ఆయన చిత్తము మనకు కావాలి. కాబట్టి సరైన సమయములో సరైన స్థలమునకు ఆయన మనలను నడిపించును. దేవుడు సాధారణముగా తొందరపడడు. అయితే ఎన్నటికిని ఆయన ఆలస్యము చేయడు. మేము గతములో ఎంత శ్రమించి ప్రయత్నించినను కొన్ని బేరాలు పనిచేయలేదు. ఎలాగైతేనేమి, సరైన సమయములో అద్దెకు మంచి స్థలాన్ని దేవుడు మాకు అనుగ్రహించినాడు. అలానే అన్నియు చేయ కొనసాగించునని మేము నమ్మినాము.

ఇప్పుడు వేర్వేరు పరిస్థితులను చూచి అవి ఎందుకు సరైనవి కావో నేను గమనించగలను. అదే సమయములో స్థలము కొరకు ఎంతో కష్టించినను, ఏమి దొరకటములేదు, అని అనిపించవచ్చు కూడా, కాని దేవుని సమయమునకు వెలుపలవుండి ఏదో జరిగించాలని ప్రయత్నము చేసినప్పుడు ఏమీ జరుగదు.

దేవుడు చేయుచున్నది నిజముగా ఆయన ఎరిగియున్నాడు. అన్నియు ఆయన ఆధీనములో ఉన్నవి. నేను ఏమి చేయబోవుచున్నానో నాకు తెలియకపోయినను నేను విశ్రమించవచ్చు ఎందుకంటే అన్ని ఎరిగినవాడు ఒక ఆయన ఉన్నాడని నాకు తెలుసు గనుక.

నీ గూర్చి ఏమిటి? నీకు యేసు తెలుసా? అలాగైతే అన్నింటిపై శక్తికలిగిన, సర్వశక్తిమంతుని, అన్ని తెలిసిన సర్వజ్ఞానిని, మరియు అన్ని సమయములయందు అన్ని చోట్ల ఉన్నవాడైన సర్వవ్యాప్తిని నీవు ఎరుగుదువు.

విశ్రమించు! నీవు వితర్కించి, వితర్కించి, తుదకు నేను వాటిని అర్థము చేసుకొన్నాను అను సమయములో, దేవుడు పూర్తిగా మార్చివేసి వేరే విధానములో చేసి నిన్ను ఆశ్చర్యపరచినట్లయితే ఏమిటి? అప్పుడు నీ సమయము అంతా వృధా చేయబడినట్లే కదా. వితర్కమందును, కలవరము నందును నీవు చాలా సమయాన్ని వృధా చేయలేదా?

ఇక్కడొక తలంపు కలదు: నీవు విశ్రమించి దేవునిని దేవునిగా ఉండనిచ్చిన యెడల *ఏమి?*

# 7

# నీ తెలివితేటల వలన (తల) ద్వారా నడిపింపబడుట

అత్యధిక పరిమాణములో నా జీవితములో నేను వాడబడేందుకు వివేచన వరమిమ్మని నేను ప్రార్థించుచున్నాను. "నీ వితర్కమును ప్రక్కన పెట్టేంతవరకు నీవు వివేచన వరము కలిగి యుండలేవని" పరిశుద్ధాత్ముడు చెప్పేనాటికే, నేను దానికొరకు కొంత కాలము నుండి ప్రార్థించుచున్నాను.

ప్రకృతి సంబంధమైన మనుష్యుడు ఆత్మసంబంధమైన మనిషిని గ్రహింపలేడని 1 కొరింథీ 2:14-16లో చెప్పబడినది. దేవుడు తన అభిప్రాయమును తెలియజేయుటకు లేఖనమును వాడుకొనినాడు. ఆత్మవివేచన జన్మనిచ్చినప్పుడు, అది అర్ధవంతమైనదో కాదో అని నాజ్ఞానము తర్కించినయెడల, నేను ఎన్నటికి ప్రగతి సాధించలేను. ఎందుకు? "ప్రకృతి సంబంధమైన మనుష్యుడు దేవుని ఆత్మవిషయములను అంగీకరింపడు మరియు అవి ఆత్మచే వివేచింప దగినవి" అని 1 కొరింథీ 2:14లో చెప్పుచున్నది కనుక. నీ జ్ఞానమునకు మించిన విషయాలు నీ ఆత్మకు తెలియును.

నీవు తిరిగి జన్మించిన దేవుని బిడ్డవైతే, పరిశుద్ధాత్ముడు నీ మానవ ఆత్మయందు నివసించును. మనము తృణీకరించు అనేక విషయాలు మనకు తెలియజేయుటకు పరిశుద్ధాత్ముడు ప్రయత్నించునని నేను నమ్ముచున్నాను, ఎందుకనగా మనము ఆత్మలోకములో పనిచేయువారము.

నేనొక ఉదాహరణ మీకు చెప్పెదను. ఒక రోజు ఉదయమున మా "లైఫ్ ఇన్ ద వర్డ్" సభలకు వెళ్ళుటకు సిద్ధపడుచుండగా ఒక ప్రత్యేక సభ యొద్ద సహకరించు పరిచర్యలు నమ్మకంగా జరిగించుచున్న స్త్రీని గూర్చి తలంపు నాకు కలిగినది. ఏదో ఒక విధంగా ఆమెను దీవించుటకు ఏమైనా చేయాలన్న కోరిక నాలో కల్గినది.

రూతు ఆన్ కొరకు నేనేమి చేయగలను ప్రభువా? అని అడిగినాను. అప్పుడు అలమారలో వ్రేలాడుచున్న క్రొత్త డ్రస్‌ను ఇవ్వాలన్న బలమైన అభిప్రాయము నాకు కల్గినది. మూడు నెలల క్రితమే దానిని నేను కొన్నాను. దానిని నేను చాలా ఇష్టపడినను, ప్రతిసారి దానిని ధరించాలన్న తలంపు కలిగినప్పుడెల్లా, దానిని వేసుకోవాలన్న ఆసక్తి నాకు కలుగలేదు. దుకాణము నుండి కొన్నది కొన్నట్లు బ్యాగులోవుండి వ్రేలాడుచున్నది. పరిమాణములో నాకన్న రూతు ఆన్ కొంచెము పెద్దది, ఆయితే అక్కడ నాకు సరిపోయే డ్రస్ లేనందున పరిమాణములో కొంచెము పెద్దదైన దానిని కొనుటయే ఆసక్తికరమైన విషయము. కాని డ్రస్ తీరు చూస్తే అది పెద్దగా అనిపించలేదు. డ్రెస్ డిజైన్ చేయబడిన విధానము చూస్తే ఇతరులు చూసినప్పుడు అది నాకు వదులుగా వున్నదన్న విషయము నేను గమనించలేదు.

ఈ డ్రస్సును ఇవ్వాలన్న బలమైన కోరిక నా ఆత్మలో కల్గినప్పుడు, "దేవా అవి నూతన వస్త్రాలు కదా" అని నేను తర్కించినాను. ప్రకృతి సంబంధమైన నా జ్ఞానము ఆత్మలో వాదించుట గ్రహించినప్పుడు, ఆ వాదన అర్థరహితమని గమనించినాను. "సరిక్రొత్తవైన నూతన వస్త్రాలను ఇవ్వమని నీవు నిశ్చయముగా చెప్పుటలేదని" తిరిగి చెప్పినాను. దేవుని స్వభావాలైన ఉదారత, మరియు శ్రేష్ఠత,

గూర్చి ఆలోచించినట్లయితే, పాతగలిగిన దానికన్నా క్రొత్తదానిని దేవుడిచ్చుటకు ఇష్టపడుచున్నాడన్న విషయాన్ని గ్రహించే దానిని.

మందిర నిర్మాణము గూర్చి రాజైన దావీదు (2 సమూ 24:24) లో ఇలా చెప్పినాడు "వెలయియ్యక నేను తీసుకొనిన దానిని నాదేవుడైన యెహోవాకు దహనబలిగా అర్పించనని చెప్పినాడు." మనకు విలువ లేనిదానిని దూరము చేసుకొనుటకు మన శరీరము అంగీకరిస్తుంది. ఏమి ఏమైనా క్రొత్త వస్త్రాలు వేరే కథ. దానిని ఇచ్చుటకు నేను త్యాగము చేయవలసి వచ్చినది.

నా వాదన హాస్యాస్పదముగానున్నదికదా! ఆ దుస్తులతో పాటు అందమైన ఎఱ్ఱని వెండి చెవిపోగులు కూడా తెచ్చుకొన్నాను అని ప్రభువుతో చెప్పినాను. చిరచిరలాడుతూ నా మీద నేను జాలిపడుచు ఈ విషయాన్ని చెప్పినప్పుడు దేవుడు నాపై జాలిపడునేమో అని నేను నిరీక్షించుచున్నాను. నా మొదటి రెండు వాదనలకు ఆయన జవాబు పూర్తి నిశ్శబ్దమైతే చెవిపోగుల విషయములో డ్రస్‌తో పాటు వాటిని ఉంచుకొనుట నీకు సమస్య కాకపోతే వాటిని కూడా ఇచ్చి వేయవచ్చని ఆయన నాకు జవాబిచ్చాడు.

దేవుడు మనతో వాదించడు. మన ఆత్మయందు కోరిక, అభిప్రాయము కలిగించుట ద్వారా ఆయన విషయమును తెలుపును మరి కొన్నిసార్లు మెల్లనైన స్వరముద్వారా, లేక తరచుగా ప్రకాశవంతమైన తన వాక్యము ద్వారా తెలియజేయును. గుర్తుంచుకోండి దేవుడు ఎప్పుడు తన చిత్తానికి వ్యతిరేకంగా చేయమని చెప్పడు, అదే వాక్యం చెప్తుంది. స్వరముల ద్వారా నడిపింపబడు విషయములో జాగ్రత్తవహించండి. చాలా స్వరములు కలవు. పరిశుద్ధాత్మయందు మీ ఆత్మ సాక్ష్యమిచ్చునట్లుగా చూచుకొనండి.

రూత్ ఆన్‌కు డ్రస్ ఇచ్చే విషయములో నా ఆత్మసాక్ష్యమిచ్చినది కాని నా శరీరము దానిని వదులుకొనుటకు ఇష్టపడలేదు. కాబట్టే అది నాకు ఎందుకు

వివేకముగా అనిపించలేదో అన్నదానికి అనేక కారణములు దేవునికి చెప్పుచు వచ్చినాను. అయితే దేవుడు నాతో వాదించకుండ ఆయన చెప్పవలసినది ఆయన చెప్పినాడు. ప్రారంభములో జరిగినది మీకు గుర్తున్నట్లయితే, నేను రూతు గూర్చి ఆలోచిస్తూ ఉన్నప్పుడు ఆమె నాకు దీవెనకరంగా ఉన్నట్లు గమనించి ఆమెకు ఏదైనా చెయ్యాలన్న ఉద్దేశ్యముతో ఆమెకు ఏమి చెయ్యగలను దేవా అని ప్రభువును అడిగినాను. ఆయన చెప్పినది నా ఆత్మకు మంచిదనిపించిన నా జ్ఞానము (వితర్కము) దానిని ఇష్టపడలేదు. అయితే నిర్ణయము తీసుకొనుట నా వంతు.

కొంతకాలము నా నిర్ణయము వాయిదా వేసినాను. దేవుని మాటకు మనము అవిధేయులము కావటములేదని రూపించుకొనుటకు సాధారణముగా ఇది మనము ఇష్టపడే మార్గమని మనము తలంచెదము. వాస్తవముగా ఆలస్యమనునది అవిధేయత. మంచి ఉద్దేశ్యాలు విధేయత కాదు గాని దేవుని వాక్యమును ఆధారము చేసుకొని క్రియ చేయుటయే విధేయత.

కొన్ని వారాలు గడిచేటప్పటికి ఈ సంఘటనను నేను పూర్తిగా మరిచి పోయినాను. కాని *దేవుడు మరువలేదు.* రూతు ఆన్ కొరకు ప్రార్థన చేస్తూ, ఆమెను ఎలా దీవించగలను ప్రభువా? అను విషయాన్ని అడుగుట మానలేదు. మరల నాకు ఎట్టి డ్రస్ కనబడింది. నేను విధేయత చూపించుటలేదు అని తుదకు గుర్తించి ఆ (దుస్తులను) డ్రస్‌ను ఆమెకు ఇచ్చినాను.

ఆమె కొరకే దానిని విక్రయించినానని దానిని ఆమెకిచ్చుటకు నిర్ణయించిన తరువాత గుర్తించినాను. కాబట్టే దానిని మూడు నెలలు సంచిలో ఉంచి నా అలమారలో వ్రేలాడదీసాను. దేవునికి ఈ విషయాలన్ని ముందే తెలుసు కాని మనకు విధేయతను గురించి ఒక వాస్తవ పథకమును ఆయన తెలియ చేయుచున్నాడు. (1 కొరింథీ 2వ) అధ్యాయములో కనబడే ప్రకృతి సంబంధమైన మనుష్యుడు ఆత్మసంబంధమైన వానిని అర్థము చేసుకొనకపోవుట ద్వారా ఈ గలిబిలంతా సృష్టించబడినది.

"ఎందుకు దేవా ఎందుకు" అని ప్రకృతి సంబంధమైన మనుష్యుడు ప్రశ్నించును. నేనెందుకు త్యాగము చెయ్యాలి? అది ఎందుకు సులభముగా ఉండకూడదు? అది ఎందుకు అంత కష్టముగా ఉండవలసివచ్చినది? శరీరానుసారమైన మనస్సు మరణము మరియు అది ఆత్మకు లోబడదని (రోమా 8:6) చెప్పుచున్నది. ఇటువంటి ప్రవర్తన మన సమాధానమును దొంగిలించునని కూడా చెప్పబడినది.

ఎందుకు, దేవా, ఎందుకు? అను ఈ పుస్తక లక్ష్యముపై దృష్టిని మీరు కోల్పోయినట్లయితే దానిని తిరిగి ధృఢపరచనివ్వండి, ఎందుచేతననగా ఈ వితర్కము మనకు కలవరమును కలిగించి, మన సమాధానమును తుదకు మన సంతోషాన్ని దొంగలించు విషయములలో ఒకటి.

*నీ జీవితాన్ని సంతోషంగా గడపాలనుకొనుచున్నావా? అయితే "వితర్కములను" విడిచిపెట్టవలెను!*

# 8

## ‘వితర్కములు’ మోసము చేయును

శరీరానుసారముగా కాక, ఆత్మానుసారముగా అనగా ఆత్మచే నడిపించబడుట నేర్చుకొనుటయే ఈ దినములలో మోసగించబడకుండుటకున్న నిరీక్షణ. వాక్యము మరియు ఆత్మద్వారా కాక వారి స్వచిత్తముచే, భావోద్రేకములచే మరియు జ్ఞానముచే నడిపింపబడే శరీరానుసారమైన క్రైస్తవుల కొరకు సాతాను ఎదురుచూచుచున్నది. కొన్నిసార్లు చెయ్యాలి, కొన్నిసార్లు పనిచేయలేము. అయితే దేవుని రాజ్యముకొరకు మనసొంత భద్రత కొరకు ఆత్మానుసారమైన చర్యలు తీసుకొనవలెను.

ప్రతిదానిని ఒక క్రమములో ఉంచాలని మనస్సు కోరుకొనును. అర్థవంతముగాను, పని ముగించబడినట్లు కనబడుటకు, ప్రతిదానికి ఏదో ఒక స్థలము కనుగొని దానిని ఆ స్థలములో ఉంచాలని అది కోరుకొనును. జవాబులేని ప్రశ్నలను మనము ఇష్టపడము. శరీరమును సిలువవేయుటకు ఆత్మ ఉపయోగించు సాధనాలలో ఒకటి జవాబు లేని ప్రశ్నలు. జవాబు తెలియనప్పుడు దేవునినైనా నమ్మాలి లేక చింతించుచూ వాటిని అర్థము చేసుకొనుటకన్నా ప్రయత్నించాలి.

విశ్వాసిని యేసు రక్షించిన తరువాత అతనిని పరిపక్వస్థలానికి నడిపించేపని పరిశుద్ధాత్మునిది. పరిస్థితులు అర్థముకానప్పుడు తండ్రిని నమ్మగలిగే విశ్వాసియే పరిపక్వము చెందిన విశ్వాసి. దేవుడు ఆయనయందు విశ్వసించు విషయములో తర్ఫీదు నిచ్చుచున్నాడు గనుక దేవుడు మన ప్రశ్నలన్నిటికి అన్నివేళల జవాబునివ్వడు. అయితే నీ మనస్సు దైవ ప్రణాళికకు గుర్తించవలెను. అది నూతనపర్చబడి ఆత్మీయంగా ఆలోచించుట నేర్చుకొనేంతవరకు, నీ మనస్సు స్వాభావికమైనదిగా మరియు శరీరానుసారమైనదిగా పరిగణించబడును.

శరీరానుసారమైన మరియు ఆత్మానుసారమైన మనస్సును గూర్చి (రోమా 8)వ అధ్యాయము మాట్లాడుచున్నది. శరీరము ఆత్మకును, ఆత్మ శరీరమునకును విరోధముగా ఆపేక్షించును. ఇవి ఒకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవని (గలతీ 5:17) చెప్పుచున్నది.

ఈ అధ్యాయ ప్రారంభమునందున్న మొదటి తలంపు యొద్దకు తిరిగి వెళ్ళెదము శరీరానుసారమైన మనస్సు ప్రతిదానిని ఏదోఒక స్థలములో ఉంచుటయో లేక సరైన స్థలములో వస్తువును అమర్చుటయో చేయును కాని మనకు తెలియని స్థలములో దానిని ఉంచదు.

ఒకసారి మా కార్యాలయమునకు ఒక మెయిల్ బాక్స్ వచ్చినది. ప్రతిదానిపై పేర్లు వ్రాసి ఉన్నవి. పేర్లు వ్రాయబడి ఉన్నవారికి నేను వర్తమానము పంపాలనుకున్నప్పుడు, ఆ మెయిల్ బాక్స్‌లలో చేయవలసిన చిన్న నోట్ పెట్టాను. అప్పుడప్పుడు, నేను చెయ్యమన్న పనిని ఉద్యోగులు చేయకపోవుట వలన నేను పరిశోధించవలసివచ్చినది. పరిశోధించిన తరువాత నేను తప్పుడు బాక్స్‌లో నోట్ పెట్టినట్లు కనుగొన్నాను. కొన్నిసార్లు పేర్లులేని ఖాళీ వాటిమీద కూడ నోట్ పెట్టినాను.

నేను మీకు బోధింప ప్రయత్నముచేయుచున్న పాఠాన్ని దేవుడు నాకు నేర్పుటకు ఈ మెయిల్‌బాక్స్‌లను వాడుకున్నాడు. నేను కార్యాలయములో తప్పుడు వాటిమీద

నోట్‌పెట్టినట్లుగా నేను కూడా కొన్నిసార్లు సరికాని విషయాలను నా తలలో ఉంచుకొనినట్లు దేవుడు నాకు వెల్లడి పరచినాడు. బయట ఏమి చిందరవందరగా లేకుండా అంతా క్రమముగా సరియైన స్థలములో పెట్టుటకు దేవునియందు నమ్మిక యుంచాలి. "వితర్కములతో" నేను గొప్ప సమస్యను ఎదుర్కొన్నాను. ఎందుకు? అని తరచుగా ప్రశ్నించినాను కాబట్టే కలవరము చింత కలిగియుండి శాంతి సంతోషాన్ని కోల్పోయినాను.

నన్ను నేను మోసము చేసుకున్నట్లు దేవుడు కొన్నిసార్లు నాకు బయలు పరచినాడు. ఎందుచేతననగా అప్పుడప్పుడు పరిస్థితినంత అర్థము చేసుకొన్నానని తలచి నా ఆలోచన ప్రకారము చర్య తీసుకోవాలా లేదా అని నిర్ణయము తీసుకునేదాన్ని. నాకంతా తెలుసునని నేనంతా అర్ధము చేసుకున్నానని, లేక అన్నియు పరిష్కరించినానని కొన్నిసార్లు తలంచేదాన్ని అయితే, నేను నిజముగా తప్పుచేసినానని తరువాత కనుగొనేదాన్ని.

నేను జ్ఞానిని కాదా అని నీవనుకొనవద్దు (సామెతలు 3:7) అను లేఖనము ద్వారా సత్యాన్ని బోధించి నా తెలివి నేను అనుకున్న దానిలో సగము కూడా లేదని దేవుడు నాకు తెలియజేసినాడు. నేను మానసిక జ్ఞానమును గూర్చి మాట్లాడుటలేదు. సమస్యలన్ని పరిష్కరించినాను అని చెప్పు మన సొంత అభిప్రాయమునుగూర్చి మాట్లాడుచున్నాను.

సామెతలు 3:5,6 చెప్పునది ఏమనగా:

> "నీ స్వబుద్ధిని ఆధారము చేసికొనక నీ పూర్ణహృదయముతో యెహోవాయందు నమ్మకముంచుము.
>
> నీ ప్రవర్తన అంతటియందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము. అప్పుడు ఆయన నీ త్రోవలను సరాళము చేయును".

దేవుడు విషయాన్ని తేటపరచినప్పుడు, నీకు కలవరము సందేహం ఉండదు, కాని వితర్కించి పరిష్కరించుటకు ప్రయత్నిస్తే నీవు వలయాలలోనికి వెళ్ళి సత్యమును ఎన్నటికి గ్రహింప లేకపోవచ్చు. “నేను జ్ఞానిని కదా అని నీవనుకొనవద్దని” 7వ వచనము చెప్పుచున్నది.

పరిస్థితికి చేరువగుటకు రెండు మార్గములు కలవు: ఒకటి సరియైనది, మరియొకటి సరికానిది: ఒకటి ఆత్మసంబంధమైనది, మరియొకటి శరీరసంబంధమైనది. నాకు అర్థము కాని వ్యక్తిగత ప్రవచనముకాని ఆత్మీయ కలవచ్చినట్లు కాని నాకు చెప్పారని అనుకొందుము. నేను “తండ్రి యొద్దకు వెళ్ళి తండ్రీ నాకిది అర్థము కావటములేదు. అర్థము చేసుకొనుటకు ఇష్టపడుచున్నాను, కాబట్టి నీ ప్రత్యక్షత మరియు గ్రహింపు దయచేయుమని నేను అడగవచ్చు.”

తరువాత నాకర్థముకాని విషయాన్ని కొంత కాలము మూలన పెట్టినాను. మరోమాటలో చెప్పాలంటే దానిని గూర్చి నేను ఆలోచించుట లేదు. దానిని దేవుని హస్తాలలో పెట్టినాను. ఆయన నాకు ప్రత్యక్షత ఇచ్చుటకు సిద్ధముగా ఉన్నప్పుడు దానిని మూలనుండి తీసి నా జ్ఞప్తికి ఆయన తెచ్చును. సంగతులన్నిటిని పరిశుద్ధాత్ముడు మనకు జ్ఞాపకము చేయునని (యోహాను 14:26) చెప్పుచున్నది. నేను అర్థము చేసుకొనలేని దానిని ఆయన తన ప్రత్యక్షత ద్వారా నాకు తెలియజేయును.

నాకు అర్థము కాని కలగాని ప్రవచనముగాని ఉన్నట్లయితే, దానిని పరిష్కరించుకొనుటకు సొంత ప్రయత్నము చేయుట రెండవ మార్గము. అనేక మందితో దీనిని గూర్చి చర్చించి వారి అభిప్రాయములను తెలుసుకొనవచ్చు. అనేకమంది అభిప్రాయబేధములు కల్గియుండెదరు కనుక అది నాకు కలవరాన్ని కలిగించవచ్చును. మరియు దేనినైన పరిష్కరించినప్పుడు నేను క్రియచేయుటను ఆరంభించెదను. వాస్తవంగా నేను యదార్థవంతురాలనైతే నా అంతరంగమందు

సమాధానము లేదని చెప్పెదను. నా తలంపులు ఆధారము చేసుకొని ఈ కల, దర్శనం మరియు ప్రవచన విషయములలో ఏదో జరిగించాలని ప్రయత్నించి నట్లయితే, *నేను పెద్ద గలిబిలికి గురయ్యేదానిని.*

"వితర్కములు" కలవరము కలిగించునన్న విషయమును గుర్తుంచుకొనుడి అయితే పరిస్థితులను గూర్చి ఆలోచించవద్దని నేను చెప్పుట లేదుగాని సరియైన అవగాహన కొరకు ఎక్కువకాలము ఆలోచించుటకును, సొంత ప్రయత్నాలతో చిక్కుముడి విప్ప ప్రయత్నించి తద్వారా వాస్తవముగా కలవరము చెందుటకు చాలా వ్యత్యాసము కలదని చెప్పుచున్నాను.

నీవు కలవరము చెందుటయే నీవు తప్పుగా వ్యవహరిస్తున్నావని దానికి సంకేతం.

# 9

# కలవరము నీ ఆనందమును దొంగిలించును

కలవరము దేవుని యొద్దనుండి వచ్చునది కాదని ఈ చివరి అధ్యాయములో నన్ను ధృఢపరచనీయండి. “దేవుడు అల్లరికి కర్తకాదని” (1 కొరింథీ 14:33) చెప్పుచున్నది “సమాధానము మీ హృదయములలో ఏలుచుండనీయుడి” (కొలస్సయ్యులకు 3:15) చెప్పుచున్నది. మన జీవితాలలో నిర్ణయాలు తీసుకొనుటకు సమాధానమును నీకు మధ్యవర్తిగా ఉండనివ్వండి. ఏది బయట ఉండవలెనో, (అంపైర్) ఏది లోపల ఉండవలెనో అనేది సమాధానము, అను మధ్యవర్తి (అంపైర్) చెప్పును.

సమాధానానికి ఖచ్చితమైన వ్యతిరేకపదము “కలవరము”, క్రమము లేకుండ గజిబిజిగా ఉండుట సమాధానము అనగా క్రమము, కలత లేకుండా అంతరంగ తృప్తి మరియు నిర్మలముగా ఉండుట. ఒక వ్యక్తికి సమాధానము లేకుంటే, ఆమె/అతడు సంతోషమును కలిగియుండలేరు. “దొంగ దొంగతనము హత్యను నాశనమును చేయుటకు వచ్చును గాని మరి దేనికి రాడు, యేసు అయితే గొఱ్ఱెలకు సమృద్ధియైన జీవమునిచ్చుటకు వచ్చెనని” (యోహాను 10:10).

జీవితాన్ని మరియు దేవునిని ఆనందించాలని కొన్ని సంవత్సరాల క్రితము నేను నిర్ణయము తీసుకొనినాను. యేసు కేవలము జీవమిచ్చుటకు కాక దానియందు ఆనందించుటకు కూడా వచ్చాడు, నా కొరకు మరణించినప్పుడు, దానిని నేను ఆనందించుటకు ప్రయత్నించవలెను.

దేవుని విశ్రాంతిలోకి ప్రవేశించుటకు, ఆయనతో అంటుకట్టబడిన జీవితము ఎలా జీవించాలో యోహాను 15వ అధ్యాయములో యేసు బోధించినాడు. 1–10 వచనాలలో అంటుకట్టబడిన జీవితము గూర్చి యేసు మాట్లాడుచున్నాడు. 11వ వచనములో ఇలా చెప్పుచున్నాడు,

> "మీ యందు నా సంతోషము ఉండవలెననియు, మీ సంతోషము పరిపూర్ణము కావలెననియు, ఈ సంగతులు మీతో చెప్పుచున్నాను."

మనము జీవితమందు సంతోషముగా ఉండవలెనని ఆయన కోరుకొనుచున్నట్లు కన్పించుచున్నది. ఆ లక్ష్యమునకు చేరకుండ కలవరము తప్పక మనలను అడ్డుకొనును.

కలవరము, కలత యందు కాక సంతోషమందు మీ జీవితాన్ని గడుపుటకు ఇష్టపడవలెనని మిమ్మును ముగింపునందు ప్రోత్సహించుచున్నాను. "*వితర్కములు*" నీవు విడిచిపెట్టాలి. ప్రతిసారి మనము ఆత్మీయ విజయము పొందినప్పుడు, మన శరీర స్వభావములో ఏదో ఒక దానిని విడిచిపెట్టవలెను. "పరిస్థితులను పరిష్కరించుటకు ప్రయత్నించుటయే" శరీర స్వభావము. అయితే ఆత్మ స్వభావమేమనగా యుక్తకాలమందు దేవుడు తన ప్రత్యక్షత ద్వారా జవాబు దయచేయునని నమ్ముట.

నీవు "వితర్కములను" విడిచినట్లయితే, సంతోషము మరియు సమాధానమనే పంట కోసెదవని నేను నిజముగా నమ్ముచున్నాను.

# నూతన జీవమును అనుభవించుట

యేసుని నీ ప్రభువుగా రక్షకునిగా ఉండు నిమిత్తము నీవు ఆయనను ఆహ్వానించకపోతే, అలా చేయమని నేను నిన్ను ఆహ్వానించుచున్నాను. దాని గూర్చి నీవు యదార్ధముగా ఉన్నట్లయితే ఈ ప్రార్థన నీవు చేయవచ్చు. అప్పుడు నీవు క్రీస్తుయందు నూతన జీవమును అనుభవించెదవు.

*తండ్రివైన దేవా, లోక రక్షకుడైన యేసుక్రీస్తు నీకుమారుడని నేను నమ్ముచున్నాను. సిలువ యందు నాకొరకు చనిపోయి, నా పాపము భరించినాడని నేను నమ్ముచున్నాను. నా స్థానములో ఆయన నరకమునకు వెళ్ళి మరణముపై సమాధిపై విజయము సాధించినాడు. యేసు మరణమునుండి పునరుత్థానుడై లేచినాడనియు మరియు ఇప్పుడు తండ్రి కుడి పార్శ్వమున కూర్చొనియున్నాడని నేను నమ్ముచున్నాను. యేసు నీవు నాకు కావాలి. నా పాపములు క్షమించి, నన్ను రక్షించి, నాలో జీవించుటకు రమ్ము. నేను తిరిగి జన్మించాలను కొనుచున్నాను.*

ఇప్పుడు యేసు నీ హృదయమందు నివసించుచున్నాడని నమ్ముము. నీవు క్షమింపబడి నీతిమంతునిగా చేయబడినావు, మరియు యేసు వచ్చునప్పుడు, నీవు పరలోకమునకు వెళ్ళెదవు.

దేవుని వాక్యమును బోధించు మంచి సంఘమును కనుగొని, క్రీస్తునందు ఎదుగుట ప్రారంభించుము. దేవుని వాక్య జ్ఞానము లేకుండా, నీ జీవితములో ఏ మార్పు కలుగదు.

ప్రియులారా,

"మీరు నా వాక్యమందు నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు! అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును" యోహాను 8:31,32 వచనములు చెప్పుచున్నవి.

వాక్యమును పట్టుకొని దానిని నీ హృదయమందు లోతుగా నాటుకొనమని నేను మిమ్మును ప్రోత్సహించుచున్నాను, మరియు 2 కొరింథీ 3:18 ప్రకారము నీవు ఆయన వాక్యము చదువుచుండగా, నీవు యేసు పోలికలోనికి మార్చబడెదవు.

ప్రేమతో
జాయిస్

# రక్షణ కొరకు ప్రార్థన

దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు మరియు ఆయన నీతో వ్యక్తిగత సంబంధమును కలిగియుండాలని ఆశిస్తున్నాడు. నీవు ఇంకను యేసును నీ స్వంతరక్షకునిగా అంగీకరించని యెడల ఇప్పుడే దానిని చేయుము. మీరు కేవలం మీ హృదయమును ఆయన కొరకు తెరచి ఈ ప్రార్థనను చేయుము.

“తండ్రీ, నేను నీకు వ్యతిరేకముగా పాపము చేసియున్నానని నాకు తెలియును. నన్ను క్షమించుము. నన్ను శుద్ధునిగా చేయుము. నేను మీ కుమారుడైన యేసులో నమ్మికయుంచుదునని వాగ్దానం చేయుచున్నాను. ఆయన నాకొరకు మరణించియున్నాడని - ఆయన సిలువపై మరణించినప్పుడు నా పాపములన్నింటిని ఆయన మోసాడని నేను నమ్ముదును. ఆయన మరణము జయించి తిరిగి లేచాడని నేను నమ్ముచున్నాను. నేను ఇప్పుడే నా జీవితమును యేసుకు అర్పించుచున్నాను.

తండ్రీ, మీ క్షమాపణ మరియు నిత్యజీవమనే బహుమతులను బట్టి మీకు వందనములు. నీ కొరకు జీవించుటకు నాకు సహాయం చేయుము. యేసు నామములో ప్రార్థించుచున్నాను. ఆమేన్.”

నీవు నీ హృదయముతో ప్రార్థించినప్పుడు దేవుడు నిన్ను అంగీకరించి, పరిశుద్ధ పరచి మరియు ఆత్మీయ మరణమనే బంధకము నుండి నిన్ను విడిపించెను, సమయం తీసుకొని ఈ లేఖనములను చదివి మరియు ధ్యానించి

మరియు మీ నూతన జీవితంలో ఆయనతో నడచుచున్న ఈ ప్రయాణంలో దేవుడు మీతో మాట్లాడునట్లు ఆయనను అడుగుము.

- యోహాను 3:16
- ఎఫెసీ. 1:4
- 1 యోహాను 1:9
- 1 యోహాను 5:1
- 1 కొరింథీ 15:3-4
- ఎఫెసీ 2:8-9
- 1 యోహాను 4:14-15
- 1 యోహాను 5:12-13

నీవు క్రీస్తుతో నీ సంబంధముతో ఎదుగుటకు ప్రోత్సహించబడునట్లుగా బైబిలును నమ్మే సంఘమును మీరు కనుగొనునట్లు దేవుని సహాయం కొరకు అడగండి. దేవుడెల్లప్పుడు మీతోనే ఉంటాడు మరియు దేవుడు మీ కొరకు దాచియుంచిన సమృద్ధియైన జీవితమును మీరు జీవించునట్లు ఆయన మిమ్మును నడిపించును.

# రచయితను గురించి

జాయిస్ మేయర్ ప్రపంచంలోని ప్రసిద్ధిగాంచిన క్రియాపూర్వకమైన బైబిల్ బోధకులలో ఒకరు, ఆనందించుడి ప్రతిదిన జీవితం అనే ఆమె టివి మరియు రేడియో కార్యక్రమాలు ప్రపంచమంతటా వందలకొలది టివి నెట్‌వర్క్స్ మరియు రేడియో స్టేషన్స్‌లో ప్రసారమవుతుంది.

జాయిస్ వందల కంటే ఎక్కువ ఉత్తేజకరమైన పుస్తకాలను రచించారు. ఆమె పుస్తకాలలో ఉత్తమంగా అమ్ముడైన పుస్తకాలు – *గాడ్ ఈస్ నాట్ మ్యాడ్ ఎట్ యు; మేకింగ్ గుడ్ హ్యాబిట్స్; బ్రేకింగ్ బ్యాడ్ హ్యాబిట్స్; డు యువర్ సెల్ఫ్ ఎ ఫేవర్. ఫర్‌గివ్; లివింగ్ బియాండ్ యువర్ ఫీలింగ్స్; పవర్ థాట్స్; మనస్సే ఒక రణరంగం; లుక్ గ్రేట్ ఫీల్ గ్రేట్; ద కాన్ఫిడెంట్ వుమన్; ఐ డేర్ యు; మరియు నెవర్ గివ్ అప్!*

జాయిస్ ప్రపంచమంతటా అనేకమంది వేలమంది ప్రజలతో మాట్లాడునట్లు సంవత్సరమంతటా సదస్సులను నిర్వహిస్తూ విస్తారంగా ప్రయాణిస్తూ ఉంటారు.

Joyce Meyer Ministries—India
Post Bag No. 1
Jubilee Hills, Hyderabad
India
www.jmmindia.org

**Go to tv.joycemeyer.org to watch Joyce's messages in a variety of different languages.**

**You can also request Prayer on Toll Free number: 1800 3454 007**

# కలవరమునకు వీడ్కోలు పలకండి... మరియు ఆనందమునకు ఆహ్వానం పలకండి!



మీరు కలవరములో ఉన్నారా? మీరు అర్థం చేసుకోలేని పరిస్థితులు ఏవైనా ఈరోజు మీ జీవితములో జరుగు తున్నాయా? మీ జీవితం ఇలా అయిపోయిందేమిటా అని ఆశ్చర్యపడుతున్నారా? మీలో మీరే “ఎందుకు, దేవా ఎందుకు?” అని ప్రశ్నించుకొనుట చూస్తున్నారా? ఇదే ప్రశ్న అత్యధికంగా అమ్ముడయ్యే రచనలను వ్రాసిన జాయిస్ మేయర్‌ను కూడా వేధించింది మరియు ఈ ప్రశ్నకు జవాబు కొరకు ఎదురు చూచుట యనునది ఆమెలోని శాంతిని మరియు ఆనందమును దొంగిలించిందని గుర్తించింది. ఇప్పుడు మీరు కూడా మీ కలవరమును ఆపివేయవచ్చు... మరియు తిరిగి మీ జీవితంలోనికి సంతోషం తేగలరు. మీరెలా చేయగలరనే విషయమును జాయిస్ మేయర్ ఇలా తెలియజేశారు:

- సమస్తమును తెలుసుకోవాలనే ప్రయత్నములతో కలిగియున్న బానిసత్వమునకు ముగింపునివ్వండి
- నమ్మకత్వము కలిగిన దేవునియందే ఆధారపడుట నేర్చుకోండి
- నిన్నటి గురించి లేక రేపటి గురించి చింతించుట మానివేయండి
- శారీరక ఉచ్చులలోనుండి మీ మనస్సును విడిపించి ఆత్మీయంగా ఆలోచించుటను నేర్పించండి

ఒకవేళ మీరు “ఎందుకు, దేవా, ఎందుకు?” అని ప్రశ్నిస్తున్నట్లయితే మీరు తప్పుడు ప్రశ్నను అడుగుతున్నారు. ఈ అద్భుతమైన మరియు అత్యవసరమైన పుస్తకము మిమ్ములను దేవుని వద్దకు నడిపిస్తుంది... మరియు ఎన్నడూ లేనంతగా మనం ఈ జీవితంలో ఆనందించుటకు సహాయపడుతుంది!

JOYCE MEYER
MINISTRIES®
Sharing Christ – Loving People

Post Bag No. 1, Jubilee Hills,
Hyderabad - 500 033